ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 195 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 26 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర



**కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది**

**లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు**

**పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని ..మిగతా 2లో

## ఉద్యోగుల వేతనాల చెల్లింపుపై
# తెలంగాణ ఆర్థికశాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)**



తెలంగాణలో ఉద్యోగుల వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ నిర్ణయానికి అనుగుణంగా ఉద్యోగులు, సిబ్బంది కచ్చితంగా ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్ఎంఐఎస్)కు ఆధార్ లింక్ చేయాల్సిందేనని ఆదేశించింది. ఈ అర్ధరాత్రి వరకు అందరూ ఆధార్ లింక్ చేయాలని స్పష్టం చేసింది. లేదంటే వేతనాలు నిలిచిపోతాయని స్పష్టం చేసింది. అన్ని శాఖల్లో కలిపి శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు మొత్తం 10.14 లక్షల మంది ఉన్నారు. వీరందరి పేర్లు, హెూదా, ఆధార్, ఫోన్ నంబర్లు తదితర వివరాలన్నీ ప్రతి నెల ..మిగతా 2లో

## కర్నూలు బస్సు ప్రమాదంలో
# వీడిన మిస్టరీ

**బైక్ వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అనే యువకుడ్ని ప్రశ్నించిన పోలీసులు**

**బైక్‌ను బస్సు ఢీకొట్టలేదని తేలిన వైనం**

**ముందుగా బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను ఢీకొట్టిందని నిర్ధారణ**

**కిందపడిన బైక్‌ను బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగాయి**

**ప్రమాదంలో 19 మంది మృతి చెందినట్లు హెూంమంత్రి ప్రకటన**





**కర్నూలు, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)**

కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం వెనుక ఉన్న మిస్టరీ వీడింది. తొలుత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, బైక్‌ను నేరుగా ఢీకొట్టడం వల్లే మంటలు చెలరేగాయని భావించగా, పోలీసుల దర్యాప్తులో అది తప్పని తేలింది. బైక్‌పై వెనుక కూర్చుని ప్రయాణిస్తూ స్వల్ప గాయాలతో బయటపడిన ఎర్రిస్వామిని పోలీసులు ప్రశ్నించడంతో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శివశంకర్, అతని స్నేహితుడు ఎర్రిస్వామి ఇద్దరూ బైక్‌పై లక్ష్మీపురం నుంచి రాత్రి 2 గంటలకు బయలుదేరారు. ఎర్రిస్వామిని ఇంటి వద్ద దించేందుకు శివశంకర్ తుగ్గలి బయల్దేరాడు. మార్గమధ్యంలో కియా షోరూం వద్ద ఓ పెట్రోల్ బంకులో ఇంధనం నింపుకున్నారు. రోడ్డుపైకి వచ్చిన కొద్దిసేపటికే వారి బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది. వేగంగా కుడివైపున ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడిపోయారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్వల్ప గాయాలైన ఎర్రిస్వామి, రోడ్డుపై ఎగిరిపడిన తన స్నేహితుడిని, రోడ్డు మధ్యలో ఉన్న బైక్ ను పక్కకి తీయాలని అనుకున్నాడు. శివశంకర్‌ను రోడ్డు పక్కకు లాగేందుకు ఎర్రిస్వామి ప్రయత్నిస్తున్న సమయంలోనే, ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చింది. రోడ్డు మధ్యలో పడి ఉన్న వారి బైక్‌ను చాలాదూరం ఈడ్చుకెళ్లింది. దాంతో ఒక్కసారిగా నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ క్రమంలోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సు మంటల్లో చిక్కుకోవడం చూసిన ఎర్రిస్వామి భయపడి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లిపోయాడు. కాగా, ఈ ఘోర దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమైనట్లు రాష్ట్ర హెూంమంత్రి అనిత నిన్న ప్రకటించిన విషయం విదితమే. మొదట ఇది రోడ్డు ప్రమాదంగా భావించినా, ఎర్రిస్వామి వాంగ్మూలంతో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై స్పష్టత వచ్చింది.



## 2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యం

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

**ఢిల్లీలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ప్రారంభించిన మంత్రి**

**2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యమని వెల్లడి**

**విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని స్పష్టీకరణ**

**దేశంలోనే తొలిసారిగా విమానం బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేశామని ప్రకటన**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)**

"గత పదేళ్లలో దేశంలో ఎన్నో విమానాశ్రయాలను నిర్మించాం. ఈ విషయంలో మేం నిపుణులమయ్యాం. మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి, మేం అక్కడ అత్యాధునిక విమానాశ్రయాన్ని నిర్మిస్తాం" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ఆయన ప్రారంభించారు. కాగా, విస్తరణ పనుల కోసం ఏప్రిల్ 2025 నుంచి మూసివేసిన ఈ టెర్మినల్, ఆదివారం తిరిగి కార్యకలాపాలు ప్రారంభించనుంది. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, భారత విమానయాన రంగంలో రాబోయే రోజుల్లో భారీ విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా 164 విమానాశ్రయాలు పనిచేస్తున్నాయని, రానున్న ..మిగతా 2లో

## ఇంటర్ విద్యావిధానంలో మార్పులు

**వచ్చే ఏడాది నుంచే అమల్లోకి కొత్త సిలబస్**

**ఫిబ్రవరి 18 నుంచి ఇంటర్ పరీక్షలు**

**హైదరాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)**




తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. 2026 ఫిబ్రవరి 25 వ తేదీ నుంచి మార్చి 18 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ ఉంటాయని, ఇంగ్లీష్‌లో ఉన్నట్లుగానే మిగతా భాషల్లోనూ ప్రాక్టీకల్స్ నిర్వహిస్తామని వెల్లడించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ సిలబస్‌లో మార్పులు జరగబోతున్నట్లు తెలిపారు. మ్యాథ్స్, ఫిజిక్స్ , కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ మారబోతున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యా విధానంలో మార్పులతో పాటు పరీక్షల తేదీలను ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్ , ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయి.. అలాగే, ఇంటర్ సిలబస్ లోనూ మార్పులు చేసినట్లు ప్రకటించారు. 12 సంవత్సరాల తర్వాత మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బొటనీ, జువాలాజీలో సిలబస్ లో మార్పులు జరిగాయని ప్రకటించారు. హ్యుమానిటీస్ సబ్జెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్ ఏప్రిల్ మొదటి వారంలో బుక్స్ అందుబాటులోకి వస్తాయని ఇంటర్ బోర్డు సెక్రటరీ వెల్లడించారు. అలాగే, కొత్త కోర్స్ కోర్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య చెప్పుకొచ్చారు. ఇంగ్లీష్ లో ఉన్నట్టు గానే మిగతా లాంగ్వేజెస్ లోనూ ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇకపై 80 మార్కులు ఎక్స్‌టర్నల్, 20 మార్కులు ఇంటర్నల్ మార్కులుగా ఉంటాయన్నారు. ల్యాబ్ ప్రాక్టికల్స్ ప్రతి సంవత్సరం 15 మార్కుల చొప్పున నిర్వహించనున్నారు. అంతేకాకుండా, ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు.



## మా లొంగుబాటు ద్రోహం కాదు

**బస్వరాజ్ తీసుకున్న నిర్ణయమే: మావోయిస్టు మాజీ నేత ఆశన్న**

**మావోయిస్టు పార్టీ ఆరోపణలను ఖండించిన ఆశన్న**

**సాయుధ పోరాట విరమణ నిర్ణయం బస్వరాజ్ బతికుండగానే జరిగింది**

**బస్వరాజ్ రాసిన చివరి లేఖను కొందరు దాచిపెట్టారంటూ ఆరోపణ**

**తమపై పౌరహక్కుల సంఘాల నేతల విమర్శలు సరికాదు**

**మాలో ఇంకా విప్లవ స్ఫూర్తి ఉంది, ప్రజల మధ్యే పనిచేస్తాం**

2లో..

## అమరులకు... ఉద్యమకారులకు
# తీరని అన్యాయం

**జాగృతి జనం బాట ప్రారంభంలో కవిత భావోద్వేగం**

**గత పదేళ్లలో వారికి సరిగా ఉద్యోగాలు ఇవ్వలేదు**

**వారిని ఆదుకోవడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం**

**అంతర్గతంగా తాను కొట్లాడినా న్యాయం జరగలేదు**



**హైదరాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అమరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యమకారుల కోసం పోరాడలేకపోయామని, అమరవీరుల కుటుంబాలకు అనుకున్నంత న్యాయం చేయలేకపోయామని భావోద్వేగానికి లోనయ్యారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేవరకు పోరాడనందుకు బహిరంగ క్షమాపణ ..మిగతా 2లో

# అమరులకు... ఉద్యమకారులకు తీరని అన్యాయం

**మొదటి పేజీ తరువాయి...**

చెప్పారు. కాగా, కవిత శనివారం నుంచి 'జాగృతి జనం బాట' కార్యక్రమం నిర్వహించనున్నారు. వరుసగా 4 నెలలపాటు ప్రజలతో ఉండేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. నిజామాబాద్ నుంచి జనంబాట కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రజలు కోరుకుంటే కొత్త పార్టీని పెట్టేందుకు కూడా సిద్ధమని కవిత ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కవిత శనివారం 'జాగృతి జనం బాట' పేరుతో రాష్ట్రవ్యాప్త పర్యటనను ప్రారంభించారు. ఈ యాత్రకు ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, అనంతరం మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయామని అంగీకరిస్తూ, వారికి మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1,200 మంది ప్రాణ త్యాగం చేశారని, కానీ అధికారంలోకి వచ్చాక వారి కుటుంబాలకు అనుకున్నంత మేర న్యాయం చేయలేకపోయామని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 500 మంది అమరవీరుల కుటుంబాలకు మాత్రమే ఉద్యోగాలు ఇవ్వగలిగాం. ఉద్యమకారులకు కొన్నిచోట్ల రాజకీయంగా నామమాత్రపు పదవులు దక్కాయి కానీ, వారికి జరగాల్సినంత న్యాయం జరగలేదు. ఎంపిగా ఉన్నప్పుడు పార్టీ అంతర్గత వేదికలపై ఈ విషయం ప్రస్తావించినా, వారి కోసం గట్టిగా కొట్లాడలేకపోయాను. అందుకే ఇప్పుడు బహిరంగంగా క్షమాపణ చెబుతున్నానని కవిత అన్నారు. అమరవీరుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వకపోతే రాబోయే ప్రభుత్వంతోనైనా ఇప్పించి తీరుతామని ఆమె హామీ ఇచ్చారు. 'సామాజిక తెలంగాణ' సాధనే లక్ష్యంగా తాను 33 జిల్లాలు, 119 నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నానని? సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు దక్కే వరకు తన పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. ' తెలంగాణ తల్లి విగ్రహం చేతిలోంచి బతుకమ్మను తీసేశారు. తిరిగి తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మను పెట్టే వరకు పోరాడదాం ' అని పిలుపునిచ్చారు. పాత మనస్పర్థలను పక్కనపెట్టి జాగృతి మాజీ సభ్యులందరూ తిరిగి కలిసి రావాలని, సామాజిక తెలంగాణ కోసం ఐక్యంగా పోరాడాలని కవిత పిలుపునిచ్చారు.

## 2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

రెండు దశాబ్దాల్లో మరో 200 ఎయిర్‌పోర్ట్‌లను నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని మంత్రి వివరించారు. "విమానాశ్రయాలను నిర్మించడం ఇప్పుడు పెద్ద సవాల్ కాదు, భారత్‌కు మరిన్ని విమానాలను తీసుకురావడం ఎలా అనేదే అసలైన సవాల్" అని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా మార్చే బృహత్తర ప్రణాళికలో టెర్మినల్ 2 ఆధునికీకరణ ఒక కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు. ఢిల్లీ విమానాశ్రయంపై ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో, దీని సామర్థ్యాన్ని 120 మిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. టెర్మినల్ 2 విస్తరణతో సుమారు 15 మిలియన్ల సీట్ల సామర్థ్యం పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక '100 మిలియన్ ప్లస్' క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం ఆరు విమానాశ్రయాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. విమాన ప్రమాదంపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, దీనిపై 'సమగ్ర దర్యాప్తు' జరుగుతోందని, దానికి కచ్చితమైన కాలపరిమితి చెప్పలేమని అన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఆూ×దీ) అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (×జూూ) నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేస్తోందని వివరించారు. ఇదే సమయంలో, ప్రమాదానికి గురైన విమానం బ్లాక్ బాక్స్‌ను తొలిసారిగా భారత్‌లోనే డీకోడ్ చేశామని, ఇది దేశీయంగా సాధించిన ఒక పెద్ద సాంకేతిక విజయమని ఆయన వెల్లడించారు.

## ఉద్యోగుల వేతనాల చెల్లింపుపై తెలంగాణ ఆర్థికశాఖ కీలకనిర్ణయం

**మొదటి పేజీ తరువాయి...**

10 వరకు ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్ఎంఐఎస్)లో నమోదు చేయాలని గత నెలలో ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఈ నెల 16 వరకు సగం మంది వివరాలు కూడా నమోదు చేయలేదు. ఈ క్రమంలో వివరాలివ్వనివారి జీతాల బిల్లులు ఈ నెలలో ఆమోదించేది లేదని ఆర్థికశాఖ హెచ్చరించింది. ఉద్యోగుల సమగ్ర వివరాలన్నీ లేకపోవడం తో కొన్నిచోట్ల అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులందుతున్నాయి. కొన్ని కార్యాలయాల్లో తాత్కాలిక ఉద్యోగులు మానేసినా, అనధికారికంగా సుదీర్ఘ సెలవులో వెళ్లినా వారి పేర్లతో వేతనాలు డ్రా చేస్తున్నారని విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో పేరు, ఆధార్, సెల్ నంబర్లతో పోల్చిచూస్తే ఎంత మంది ఉద్యోగులు ఉన్నారనే స్పష్టమైన వివరాలు అందుతాయని భావించి వివరాలు పంపాలని కోరగా పలు కార్యాలయాలు స్పందించడం లేదు.

## మా లొంగుబాటు ద్రోహం కాదు

**హైదరాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)**

తమ లొంగుబాటుపై మావోయిస్టు పార్టీ చేస్తున్న ఆరోపణలపై మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న (రూపేశ్) సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము కోవర్టులుగా పనిచేసి పార్టీకి ద్రోహం చేశామన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. సాయుధ పోరాటాన్ని విరమించాలనే నిర్ణయం మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు (బస్వరాజ్) బతికుండగానే ఆయన నాయకత్వంలో తీసుకున్నదేనని స్పష్టం చేశారు. ఈ మేరకు లొంగిపోయిన ఇతర మావోయిస్టులతో కలిసి ఆయన ఓ వీడియోను విడుదల చేశారు.

"మావోయిస్టు పార్టీ నుంచి ఎవరు బయటకు వచ్చినా ద్రోహులు అనడం పరిపాటి. అందుకే మొదట స్పందించవద్దని అనుకున్నాం. కానీ, పార్టీకి జరిగిన నష్టానికి మేమే కారణమని, కోవర్టులుగా పనిచేశామని ఆరోపించడంతో సమాధానం చెప్పాలని ఈ వీడియో చేస్తున్నాం" అని ఆశన్న తెలిపారు. అడవి మార్గాన్ని వీడే క్రమంలో సాయుధ పోరాట విరమణ, శాంతి చర్చలు అనే రెండు అంశాలపై చర్చ జరిగిందని, చివరికి సాయుధ పోరాట విరమణకే మొగ్గు చూపినట్లు వివరించారు. ఈ చర్చలన్నీ ఏప్రిల్-మే నెలల్లో బస్వరాజ్ నాయకత్వంలోనే జరిగాయని, ఇప్పుడు ఆయన చనిపోయారు కాబట్టి తిరిగి వచ్చి చెప్పలేరనే ధైర్యంతో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆశన్న విమర్శించారు.

సాయుధ పోరాట విరమణ విషయంలో బస్వరాజ్ రాసిన చివరి లేఖను పార్టీలోని కొందరు కీలక నేతలు దాచిపెట్టారని ఆశన్న సంచలన ఆరోపణలు చేశారు. "మే 18న బస్వరాజ్ తన చివరి లేఖ పంపిన తర్వాతే ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఆ తర్వాత నేను కొందరు కేంద్ర కమిటీ సభ్యులను కలిసి ఆ లేఖను చూపించాను. మనం ఎలాంటి తప్పు నిర్ణయం తీసుకోలేదని, పార్టీని కాపాడుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని బస్వరాజ్ ఆ లేఖలో స్పష్టంగా రాశారు. అయితే మే 13న ఆయన కేంద్ర కమిటీ సభ్యులందరికీ రాసిన లేఖను మాత్రం ఒకరిద్దరు చదివి, మిగతావారికి ఇవ్వకుండా దాచిపెట్టారు. ఆ లేఖ బయటకు వస్తే వాస్తవాలు తెలుస్తాయనే భయంతోనే ఇలా చేస్తున్నారు" అని ఆశన్న ఆరోపించారు.

## తీసుకున్న డబ్బులో రూ.1000 ఇచ్చే విషయంలో జరిగిన గొడవలో ఒకరి హత్య



సయ్యద్ అఫ్రోజ్


బుద్వేల్, అక్టోబరు 25 (ప్రభాత ఉదయం): తన వద్ద తీసుకున్న డబ్బుల్లో రూ.1000 ఇవ్వక పోగా, తనను దుర్భాషలాడడనే కోపంతో ఇద్దరు స్నేహితులతో కలసి ఓ ఆటో డ్రైవర్ ను దారుణంగా కత్తులతో పొడిచి హత్య చేశారు. ఈ సంఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ వట్టెపల్లి ప్రాంతంలో శుక్రవారం రాత్రి 12 :15 నిమిషాలకు జరిగింది. వివరాలను మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్ నరేందర్ వెల్లడించారు. వట్టెపల్లి కి చెందిన షేక్ అఫ్రోజ్ వద్ద అదే బస్తీకి చెందిన ఆటో డ్రైవర్ సయ్యద్ అఫ్రోజ్ కొంతకాలం క్రితం రూ. 5వేలు అప్పుగా తీసుకున్నాడు. తిరిగి 4వేలను ఇచ్చేశాడు. మిగతా రూ. 1000లను ఇవ్వమని షేక్ అఫ్రోజ్ రెం డు రోజుల కోసం సయ్యద్ అఫ్రోజ్ ను కోరగా ఆయన ఇవ్వకపోగా దుర్భాషలాడాడు. "అది మనస్సులో పెట్టుకున్న షేక్ అఫ్రోజ్ శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో ఆటో డ్రైవర్ ను పిలిచి వారి ఇంటికి కొద్ది దూరం వెళ్లాక తన వెంట వచ్చిన స్నేహితులు షేక్ సోహెల్, రిజ్వాన్ లతో కలసి కత్తులతో పొడిచి హత్య చేశాడు. హత్యకు గురైన ఆటో డ్రైవర్ సయ్యద్ అఫ్రోజ్ (21) భార్య షబానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మైలార్ దేవుపల్లి పోలీసులు నిందితులైన షేక్ అఫ్రోజ్(18), షేక్ సోహెల్, రిజ్వాన్ లను అరెస్ట్ చేసి శనివారం రిమాండ్ కు తరలించారు. వారి వద్ద నుంచి రెండు కత్తులను స్వాధీనం చేసుకున్నారు. కేసును మైలార్దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గగన్ పహడ్ వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల తనిఖీలు




గగన్ పహాడ్ వద్ద ప్రైవేట్ ట్రావెల్ బస్సు లను తనిఖీ చేస్తున్న ఆర్టీఏ అధికారులు

బుద్వేల్, అక్టోబరు 25 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ గగన్పహడ్ లో విస్తరించి ఉన్న బెంగుళూరు జాతీయ రహదారిలో శనివారం ఉదయం 4 :30 గంటల నుంచి 9గంటల వరకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను ఆర్టీఏ అధికారులు తనిఖీ చేశారు. బస్సులలో ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకుంటున్నారా, ఎమర్జెన్సీ డోర్ పనిచేస్తుందా, ఏసీ బస్సుల్లో ఎమర్జెన్సీ డోర్ ను బ్రేక్ చేయడానికి కావాల్సిన పరికరాలు ఉన్నాయా.. అని కుణ్ణంగా పరిశీలన చేశారు. నిబంధన ల ప్రకారం ఎలాంటి పరికరాలు లేకున్నా అలాంటి బస్సులకు జరిమాన విధించారు. ట్రావెల్స్ బస్సు ల్లో కమర్షియల్ గూడ్స్ వస్తువులేమైన తీసుకువస్తున్నారా.. పరిశీలించి ఎవరైన కమర్శియల్ గూడ్స్ వస్తువులు తీసుకువచ్చినట్లయితే వారికి జరిమాన విధించారు. ఆరాంఘర్ మీదుగా నగరంలోకి రావాల్సిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు గగన్పహడ్ వరకే పరిమితం కావడం కొసమెరుపు.



పుస్తకాలను పరిశీలిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం బలరాం, డాక్టర్ కె ఝూన్సీ రాణి లు

## ముగిసిన వ్యవసాయ పుస్తక ప్రదర్శన

బుద్వేల్, అక్టోబరు 25 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో వర్సిటీ సెంట్రల్ లైబ్రరీ లో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన వ్యవసాయ పుస్తక ప్రదర్శన శనివారం ముగిసిం ది. 1000 మంది విద్యార్థులు, ఆధ్యాపకులు, శాస్త్రవేత్తలు, ఉద్యోగులు ఈ పుస్తక ప్రదర్శనను రెండు రోజుల పాటు తిలకించారు. శనివారం వర్సిటీ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం. బలరాం, డీన్ అగ్రికల్చర్ డాక్టర్ కె. ఝూన్సీరాణి లు వ్యవసాయ పుస్తక ప్రదర్శన ను తిలకించి మంచి మంచి పుస్తకాలను ప్రదర్శనలో ఉంచడం సంతోషం అన్నారు. బీఎస్సీ అగ్రికల్చర్ యూజీ కోర్సు చదువుతున్న విద్యార్థులతో పాటు పీజీ, పీహెచ్ఏ చదువుతున్న విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎం తో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. డిల్లీ కి చెందిన ప్రముఖ నాలుగు పబ్లికేషన్స్ తో పాటు హైదరాబాద్ కు చెందిన నాలుగు పబ్లికేషన్స్ కు చెందిన వారు పుస్తక ప్రదర్శనలో వ్యవసాయ విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను ఉ ంచడం సంతోషకరమన్నారు. వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య సహకారంతో వర్సిటీ గ్రంధ పాలకుడు డాక్టర్ వివేక్ వర్ధన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ పి రవి కుమార్ ల పర్యవేక్షణలో ఈ వ్యవసాయ పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఓ పెయింటర్ ఆత్మహత్య



కె అర్జున్

బుద్వేల్, అక్టోబరు 25 (ప్రభాత ద ఉదయం) : ఆర్థిక ఇబ్బందులతో ఓ పెయింటర్ ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.. బుద్వేల్ రెడ్డి బస్తీ కి చెందిన దివంగత నగేశ్ కుమారుడు కె అర్జున్ (34) పెయింటర్ గా పనిచేస్తాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా శనివారం తన ఇంట్లోని ఫ్యానుకు చీర తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు అర్జున్ మృ తదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురీ కి తరలించారు.

## ఈ నెల 27న 111 మద్యం దుకాణాల డ్రా తీయనున్న అధికారులు

బుద్వేల్, అక్టోబరు 25 (ప్రభాత ఉదయం) : రంగారెడ్డి జిల్లా లో గల 111 మద్యం దుకాణాలకు 8536 దరఖాస్తులు వచ్చాయని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ క్రిష్ణప్రియ ఓ ప్రకటనలో తెలిపారు. పురుషుల నుంచి 7,185 దరఖాస్తులు రాగా, స్త్రీల నుంచి 1351 దరఖాసు బిలు వచ్చాయన్నారు. 2025 డిసెంబరు1 నుంచి 2027 నవంబరు 30 వరకు నిర్వహించుకునే మద్యం దుకాణాల దరఖాస్తులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సమక్షంలో ఈ నెల 27 శంషాబాద్ లోని మల్లిక కన్వెన్షన్ లో డ్రా తీయడం జరుగుతుందన్నారు. డ్రా లో పాల్గొనే వారు ఒక గంట ముందుగానే మల్లిక కన్వెన్షన్ లోకి రావాలన్నారు.



## జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

**మొదటి పేజీ తరువాయి...**

కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. మోసాన్ని మోసంతోనే జయించాలని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ మొదటి పేజీ తరువాయి... పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్‌తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంమీడియాతో కేటీఆర్ మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు జాదూగాళ్లు అని దెప్పిపొడిచారు. అన్ని మతాల వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అవ్వా, తాతలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని అన్నారని.. ఇచ్చారా అని నిలదీశారు. మహిళలకు రూ. 2500 ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయి. ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసింది. వృద్ధులు, రైతులు, మహిళలు అందరిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం మోసపోయాం.. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అందుకే మేం కూడా జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తామని గ్రామల నుంచి రైతులు, ప్రజలు చెబుతున్నారని అన్నారు. మోసాన్ని మోసంతోనే జయించాలి. ప్రజల నిజమైన అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలి. తెలంగాణలోని గరీబోళ్లు, కార్మికులు, రైతులు అందరూ జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారు. జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే నెల 11న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కేటీఆర్ కోరారు. మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు.



బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం చేస్తున్న ఆలయ నిర్వాహకులు...

## కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) అక్టోబర్ 25(ప్రభాత ఉదయం) అల్వాల్‌లో బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుభ శనివారం ఆలయ నిర్వాహకులు స్వామివారికి పూజలు చేపట్టారు. ఉదయం నుండే కార్తీక మాసం కావడంతో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదతో పాటు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్‌లో రోడ్లు అధ్వాన్నం



బుద్వేల్ గేట్ వే హై స్కూల్ ముందు అధ్వాన్నంగా ఉన్న రోడ్డు

బుద్వేల్, అక్టోబరు 25 (ప్రభాత ఉదయం): బుద్వేల్ లో రోడ్లు అధ్వాన్నంగా తయారైనాయి. పాడైన రోడ్లలో కనీసం ప్యాచ్ వర్క్ కూడా చేయలేని పరిస్థితిలో రాజేంద్రనగర్ సర్కిల్ ఇం జనీరింగ్ విభాగం అధికారులున్నారు. నెలల తరబడి గుంతలమయమైన రోడ్లలో వాహనదారులు ప్రయాణిస్తు నడమునొప్పి లాంటి ఇబ్బందులతో బాధపడుతున్నారు. కార్లు, ద్విచక్ర వాహనాలు పాడైతున్నాయి. బుద్వేల్ అపోలో ఫార్మసీ నుంచి శ్రీ శివాంజనేయ స్వామీ దేవాలయం మీదుగా సాయి క్రిష్ణకాలనీ రోడ్డుతో పాటు, బుద్వేల్ వికాస్ స్కూల్ నుంచి బొద్రాయి మీదుగా శ్రీ కుసుమ హరనాథ బాబా మందిరం నుంచి భగవతీగూడ వెళ్లే దారి పూర్తిగా పాడైంది. న్యూ గ్రీన్ సిటీలోని పను రహదారులు గుంతలమయంగా మారాయి. ఈ దారిలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్లు త్వరగా పాడైతున్నాయి. బుద్వేల్ లో రోడ్లను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**బన్సీలాల్ నగర్ నుంచి కిస్టమ్మ గుట్ట వరకు డబుల్ రోడ్డును అభివృద్ధి చేయాలి :**

బన్సీలాల్ నగర్ చౌరస్తా లోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి కిస్టమ్మ గుట్ట వరకు గల రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేసి సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ రోడ్డులో ప్రతి రోజు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని గుర్తు చేస్తున్నారు.

# పాగుంటా జాతర్లో వసూళ్ల దందా

### చిరు వ్యాపారుల నుంచి అందినకాడికి దోచిన వైనం

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం) జాతర్లో జీవనోపాధికై ఏర్పాటు చేసుకున్న దుకాణాలపై భారీ వర్షాలతో ఆస్తినష్టం చేకూరిస్తే... జీవనోపాధి కోల్పోయి చిరువ్యాపారుల రోడ్డున పడితే వారికి మనోధైర్యాని ఇయ్యాల్సిన వారు ( ఆయా శాఖల అధికారులు) దర్జాగా మాముళ్లు వసూళ్ల చేశారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాతర్లో దుకాణాలు వేసుకుని బతకడం బదులుగా కూలీ చేసుకుని బతకడం మేలంటున్నారు చిరు వ్యాపారులు. ఇదీ జాతర్లో వివిధ రకాల దుకాణాలు వేసుకుని జీవనోపాధి పొందుతున్న చిరువ్యాపారులు మనోవేధన. కేటిదొడ్డి మండలం వెంకటాపురంలో గల పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా వివిధ ప్రాంతాలనుంచి బొమ్మలు, మిఠాయి, ఇతర వస్తువులు, మటన్, చికెన్ అమ్మకా లకోసం ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారు. పాగుంటా జాతరలో సుమారు 120కి పైగ దుకాణాలు వెలిశాయి. వెంకన్న స్వామి జాతరలో వెలసిన వివిధ దుకాణదారుల నుంచి వివిధ శాఖల అధికారులు దుకాణానికి ఓ రేటు అంటూ



జాతర్లో వ్యాపారాలు లేక వెలవెలపోతున్న దుకాణాలు


దర్జాగా వసూళ్ల చేశారంటా. ఒక్కో దుకాణం నుంచి 1000 నుంచి 2000 వరకు వివిధ శాఖల అధికారులు వసూళ్ల చేయడంతో చిరు వ్యాపారులు మనోవేధనకు గురవుతున్నారు. వసూళ్లు చేసింది దేవాదాయ శాఖ...? లేక పోలీస్ శాఖ అనేది చెప్పడానికి వ్యాపారులు జంకుతున్నారు..మేము కాదంటూ మేము కాదని ఒకరిపై నొక్కరు ఆయా శాఖల అధికారులు చెప్పుకొస్తున్నారు కాని వసూళ్లు చేసింది నిజమే అని అంతా పాగుంట వెంకన్న స్వామి నే చూసుకుంటారని చిరు వ్యాపారులు చెబుతున్నారు. వెంకన్న స్వామి తేరు రోజున కురిసిన భారీ వర్షానికి చిరు వ్యాపారుల గుడారాలు/దుకాణాలు కుప్పకూలాయి. వర్షానికి దుకాణాలు ముద్దకావడంతో మిఠాయి, తినుబండారాల వస్తువులు నేలపాలయ్యాయి. మరుసటి రోజు అదే వాన పడటంతో వ్యాపారాలు పూర్తిగా దెబ్బితిన్నాయి. ఇదంతా చూసిన ఆయా శాఖల అధికారులు తమకేమి పట్టన్నట్లు తమ మాముళ్లు తమకు ఇవ్వాలంటూ దర్జాగా వసూళ్లు చేశారంటా. అలాగే జాతర్లో ఏర్పాటు చేసుకున్న దుకాణ సముదాయాలైన, హోటల్స్, కూల్ డ్రింక్స్ , స్వీట్ షాప్స్, రంగుల రాట్నాలు, మటన్ షాపులకు విద్యుత్ వినియోగం తప్పనిసరి అవసరం. దీన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ వినియోగదారుల నుంచి డబ్బులు వసూలు వేశారంటా. ఒక్కో షాపుకు 300 నుంచి 2000 వరకు విద్యుత్ శాఖ అధికారులు సైతం వసూళ్లు చేశారంటా. ఇలా ఎవరికి తోచినంతా వారు దోచుకుంటు పోయారే కాని వర్షాలకు వ్యాపారాలు లేక పెట్టిన పెట్టుబడులు వెళ్లక చిరువ్యాపారుల కష్టాలకు కనించలేకపోయారంటా. జాతర్లో ఏర్పాటు చేసుకున్న దుకాణాలకు తైబజార్ మాదిరిగా కనీసపు దుసుము దేవాదయ శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. కాని దేవాదయ శాఖతో పాటు పోలీస్, విద్యుత్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది వసూళ్లకు పాల్పడటంపై చిరు వ్యాపారులు, భక్తులు మండిపడుతున్నారు. దీనిపై ఆయా శాఖల అధికారులు వివరణ కోరగా జాతర్లో వెలసిన దుకాణాదారుల నుంచి ఏ రకమైన రుసుము వసూళ్లు చేయలేదని, ఎవరైన వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# రైస్ మిల్లర్ల ఇష్టారాజ్యం



### కోట్లకు పడగెత్తిన మిల్లర్లు
### సీఎంఅర్ ధాన్యం పక్కదారి
### చోద్యం చూస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం)సీఎంఆర్ అప్పగించే విషయంలో మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం సేకరించి సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) కోసం మిల్లర్లకు ఇస్తుంది. మిల్లర్లు ఆ ధాన్యాన్ని మర ఆడించి బియ్యాన్ని నిర్ణీత సమయంలో తిరిగి ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉంటుంది. రైతుల నుంచి ధాన్యం కొని మిల్లుల్లో బియ్యంగా మార్చి రేషన్ షాపులకు తరలించే క్రమంలో మిల్లర్లు కోట్లాది రూపాయల అక్రమ దందాకు తెరలేపారు. సంవత్సరం లోపు మిల్లులకు తరలించిన వడ్లను బియ్యంగా మార్చేందుకు సమయం ఉండడంతో మిల్లర్లకు కేటాయించిన సీఎంఅర్ ధాన్యం కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు తరలించి ఎక్కువ ధరలకు సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో పట్టుబడిన సీఎంఆర్ ధాబ్యం లారీలే ఇందుకు ఉదాహరణగా నిలుస్తున్నాయి.ప్రభుత్వం ఇచ్చే క్వింటాల్ వడ్లకు 67 కిలోల బియ్యం చొప్పున మిల్లర్లు తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాలో కొన్ని రైస్ మిల్లుల యజమాన్యం తక్కువ ధరలో ఉన్న సన్న వడ్లను మర ఆడించి రేషన్ బియ్యం రూపంలో సివిల్ సప్లయ్ శాఖ ద్వారా ప్రభుత్వానికి అందిస్తున్న ఘనులు తయారయ్యారు.




మరి కొందరు మిల్లులు నడపకుండానే గ్రామాల్లో కొన్న బియ్యాన్ని తీసుకువచ్చి చూపిస్తున్నారని తెలిసింది. ఇది ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్ల నుంచి సకాలంలో సీఎంఆర్ తీసుకోవడంతో పాటు రేషన్ బియ్యం దందాను అరికట్టేందుకు సివిల్ సప్లయ్ శాఖ అధికారులతో మిల్లర్లు చెట్టాపట్టాలు వేసుకుని తిరగడంతో మిల్లర్ల రాజ్యమేలుతున్నారు.. సీఎంఅర్ ధాన్యం పక్కదారిపట్టిస్తూ కోట్ల రూపాయాలు సంపాదిస్తున్న మిల్లర్ల పై చర్యలు తీసుకోవడానికి జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు చర్యలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని రైస్ మిల్లుల నుంచి నాణ్యత లేని బియ్యాని రేషన్ షాపుల ద్వారా లబ్దిదారులకు అందిస్తున్నారని ఆరోపణలు వస్తున్న క్రమంలో ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి ఉద్యోగి వరకు డబ్బులు తీసుకొని నాణ్యతలేని బియ్యాన్ని సివిల్ సప్లయ్ శాఖ తీసుకుంటుందనే ఆరోపణలు వస్తున్నాయి.

#### మిల్లర్ల మాయాజాలం

జోగులాంబ గద్వాల్ జిల్లాలోని రైసు మిల్లుల యజమానులు ప్రభుత్వానికి సీఎంఆర్ (కస్టం మిల్లింగ్ రైస్) ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రతి సీజన్‌లో ప్రభుత్వం పలు ఏజెన్సీలతో నేరుగా కొనుగోలు చేస్తున్నారు. అలా రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సీఎంఆర్ (కస్టం మిల్లింగ్ రైస్) కోసం రైస్ మిల్లర్లకు అప్పగిస్తుంది. ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకున్న మిల్లర్లు దాన్ని మరాడించి, బియ్యంగా మార్చి పౌరసరఫరాల శాఖ ద్వారా తిరిగి ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంటుంది. కాగా సీఎంఆర్ కోసం సీజన్ల వారీగా ఎప్పటికప్పుడు ధాన్యం తీసుకుంటున్న మిల్లర్లు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు తరలించి సొమ్ముచేసుకుంటున్నారని ఆరోపణలున్నాయి. ఏ సీజన్‌లో వచ్చిన ధాన్యాన్ని అదే సీజన్‌లో ఇవ్వాల్సి ఉన్నా మిల్లర్లు ఏళ్ల తరబడి పక్కదారి పట్టిస్తుండటంతో జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తంలో సీఎంఆర్ పెండింగులో పడింది. ఇటీవల కేటిదొడ్డి, గద్వాలలో పలు రైస్ మిల్లుల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో బహిర్గతమైంది.

#### రేషన్ బియ్యం దందాకు అడ్డే లేదు..

అధికారుల అండతో రైస్ మిల్లర్లు రేషన్ బియ్యాన్ని అక్రమంగా మిల్లులకు తరలిస్తున్నారు. జిల్లా కేంద్రంలో బీరెల్లి రోడ్డులో గల ఓ రైస్ మిల్లుకు గత వారం రోజుల కిందట రేషన్ బియ్యం తరలిస్తున్నారని పక్కా సమాచారంతో స్థానికులు డయల్ 100కు పోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. మిల్లుకు తరలించే రేషన్ బియ్యం అరికట్టాల్సిన పోలీసులు, మిల్లు యజమానితో మిలాఖత్ అయి డయల్ 100కు పోన్ చేసిన స్థానికుల పై కేసు పెడుతామని బెదిరించడంతో స్థానికులు చేసేదేమి లేక వెనుదిరిగి వెళ్లారు. అంతేకాకుండా రైస్ మిల్లుకు తరలిస్తున్న రేషన్ బియ్యాని పోన్ లో రికార్డు చేసిన స్థానికుల పోన్ లు పోలీసులు లాకొని డెలీట్ చేయడం ఇప్పుడు జిల్లా కేంద్రంలో చర్చగా మారింది. ఇలా జిల్లాలోని పలు రైస్ మిల్లులకు నిత్యం రేషన్ బియ్యం తరలించి ప్రభుత్వానికి అప్పగిస్తున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే 2025 యాసంగి సీజన్ సిఎంఅర్ ధాన్యం ఇతర రాష్ట్రాలలో విక్రయించి వాటి స్థానంలో తక్కువ నాణ్యతతో కూడిన సన్న బియ్యాని మర ఆడించి ప్రభుత్వానికి రేషన్ బియ్యం అందిస్తున్నారు. కొన్ని మిల్లులు ఏకంగా రేషన్ కార్డు లబ్ధిదారుల నుంచి సేకరించి రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్నారు.

#### కేసులు నమోదు చేసిన చర్యలు శూన్యం

గద్వాల జిల్లాలో రైస్ మిల్లర్ల చేతివాటం పతాకస్థాయికి చేరుకున్నది. సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) ధాన్యం విషయంలో అధికారులు అండదండలతో కొంతమంది మిల్లర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. 2023-2024, 2024-25 సంవత్సరానికి సంబంధించి రైస్ మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ ధాన్యం లెక్కలను రాష్ట్ర విజిలెన్స్ అధికారులు బృందాలుగా ఏర్పడి అయా మిల్లుల్లో తనిఖీలు చేయగా ఆయా మిల్లులకు కేటాయించిన ధాన్యం వివరాలతోపాటు ధాన్యాన్ని మిల్లింగ్ చేయగా నిల్వ ఉన్న బియ్యం వివరాలను పరిశీలించారు. కేటి దొడ్డి మండలం నందిన్నె లోని ఓ రైస్ మిల్లుకు కేటాయించిన సీఎంఆర్ ధాన్యం మరాడించి ప్రభుత్వానికి బియ్యాన్ని సక్ర మంగా అందించలేదు. విజిలెన్స్ అధికారులు తనిఖీలో సుమారు 7 కోట్ల పైననే విలువైన ధాన్యాన్ని స్వాహా చేసినట్లు తేలింది. దీని ఆధా రంగా మిల్లు యజమానిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి చేతు లు దులుపుకున్నారు. మిల్లుల యజమానికి ఆర్ఆర్ ఆర్ట్ కింద విజిలెన్స్ అధికారులు నో టీసులు జారీ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గద్వాల పట్టణంలోని డ్యాం కు వెళ్లే దారిలో ఉండే ఓ రైస్ మిల్లును ఈనెల 18న హైదరాబాద్ నుండి వచ్చిన విజిలెన్స్ అధి కారులు తనిఖీలు చేయగా 2022-23 వానకాలం యాసంగి 2024 25 కు సంబందించిన 2. 25 కోట్ల విలువచేసే సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టినట్లు విచారణలో తేలింది . ఇలా జిల్లాలోని కొన్ని రైస్ మిల్లుల యజామాన్యం బహిరంగానే అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనుకాడుతున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ లెక్కన మిల్లర్లు ఎంత అవినీతి జరిగిందో తెలుసుకో వచ్చు దీని వెనక ప్రజాప్రతినిధుల హస్తం ఉన్నదా అని ఆరోపణ వినిపిస్తున్నాయి. మరో మిల్లు యజమాని సివిల్ సప్లై అధికారులకు కేటాయించిన ధాన్యం బయట విక్రయించి రాయచూర్ నుండి రెండో క్వాలిటి బియ్యాన్ని తెచ్చి ప్రభుత్వానికి సరిపడా చేసినట్లుగా తెలిసింది ఈ విషయం జిల్లా సివిల్ సప్లై అధికారులకు తెలిసిన ప ట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి.జిల్లా కేంద్రంలో గల రైస్ మిల్లులకు రేషన్ బియ్యం తరలిస్తున్నారన్నా ఆరోపణ నేపథ్యంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు పోన్ లో సంప్రదించేందుకు యత్నించగా అందుబాటులోకి రాలేదు.



## ఫర్టిలైజర్ దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీ

### నకిలీ పురుగుల మందులు స్వాధీనం చేసుకున్న అధికారులు




గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)వివిధ రకాల పురుగుల మందుల గోదాంపై పోలీసులు, వ్యవసాయ అధికారులు దాడులు చేసి రూ. 4,66,820 పురుగుల మందులను స్వాధీనం చేసుకున్నారు. అయిజ ఎస్ఐ శ్రీనివాస్ రావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అయిజ మండలం పులికల్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా సూపర్ సింబోలా మైక్రోనూట్రింట్ కంపెనీ పేరుతో నకిలీ మందులు తయారు చేస్తున్నట్లు సమాచారం రావడంతో శనివారం అయిజ మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. వీరేష్ అనే వ్యక్తి సూపర్ సింబోలా మైక్రోనూట్రింట్ కంపెనీ పేరు తో ఎలాంటి అనుమతులు లేకుండా పురుగుల మందులను స్థానిక రైతులకు విక్రయిస్తున్నట్లు నిర్ధారించారు. గోదాంను తనికీ చేయగా పలు రకాల పురుగుల మందులను స్వాధీనం చేసుకున్నారు. పురుగుల మందుల తయారికి ప్రభుత్వ అనుమతులు లేకపోవడంతో ఏఓ జనార్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి వివేక్, ఝూన్సీ రాజేందర్ రెడ్డి

## జనహితం కోసం పనిచేసే నాయకుడు నవీన్ యాదవ్

### జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు తథ్యం
### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పార్టీ నాయకులు ఉత్సాహంగా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి , మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే శంకర్ తో కలిసి యూసుఫ్ గూడా, ఎర్రగడ్డ ప్రాంతాల్లో ప్రజలను కలుస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రచారం సందర్భంగా నాయకులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వమే హామీ ఇవ్వగలదు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించి అభివృద్ధి దిశగా ముందుకు నడిపించండి అని పిలుపునిచ్చారు.ఝూన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు తథ్యంమన్నారు జనహితం కోసం పనిచేసే నాయకుడే నవీన్ యాదవ్. ఆయన విజయం అంటే ప్రజల విజయం అని పేర్కొన్నారు.



దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా
శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

### స్వామివారి బ్రహ్మోత్సవాలకు మంత్రి కొండా సురేఖను ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్
### ఆలయ అభివృద్ధికి సహకరించండి: ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు పేదల దేవుడిగా కొలిచే శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆహ్వానించారు. శనివారం హైదరాబాదులోని మంత్రి కొండా సురేఖ స్వగృహానికి వెళ్లి శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా బ్రహ్మోత్సవాల పోస్టర్ ను విడుదల చేయించి ఆహ్వానించారు. మంత్రి కొండా సురేఖను ఆహ్వానించిన వారిలో శ్రీ కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గౌని. గోవర్ధన్ రెడ్డి , ఈవో , ఆలయ అర్చకులు , పాలకమండలి సభ్యులు ఉన్నారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకారం అందజేయాలని మంత్రి కొండా సురేఖను ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. అందుకు మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా
# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి



సీఈఓ సుదర్శన్ రెడ్డి తో వీసీ లో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

## చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి..
## వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మాట్లాడుతూ... 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఎ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఎ జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఎ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎఈ ఆర్ఓఓ ల ఆధ్వర్యంలో బిఎల్ఓ సూపర్ వైజర్లు, బిఎల్ఓ లు బిఎల్ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా. దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీసీ లో అదనపు కలెక్టర్ బెన్షలోమ్, ఆర్డీ వో లు, తహసీల్దార్ లు, కలెక్టరెట్ ఏఓ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 27న మల్లికా గార్డెన్‌లో వైన్ షాపుల డ్రా

### శంషాబాద్ ఎక్సైజ్ పరిధిలోని వైన్ షాప్ ల దరఖాస్తుల లక్కీడ్రా

శంషాబాద్, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ప్రొఫెషన్, ఎక్సైజ్ పరిధిలోని వైన్ షాపులకు లాట్ల డ్రా ఈనెల 27 తేదీన ఉదయం 11.00 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరెడ్డెంట్ డాక్టర్ కృష్ణ ప్రియ తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జాతీయ రహదారి 44 వద్ద ఉన్న మల్లికా కన్వెన్షన్ వేదిక వద్ద జరుగుతుందన్నారు. 2025-2027 ఏడాది వైన్ షాపుల లీజు సంవత్సరానికి (01.12.2025 నుండి 30.11.2027 వరకు) (111)ూ4 దుకాణాలకు అందిన మొత్తం దరఖాస్తులు (8536), ఇందులో పురుష దరఖాస్తుదారులు (7185) ఉ మహిళా దరఖాస్తుదారులు (1351) ఉన్నాయన్నారు. దరఖాస్తుదారులు ఈనెల 27వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని చీఎ-44 వద్ద ఉన్న మల్లికా కన్వెన్షన్, ఆధార్, గుర్తింపు కార్డు రుజువుతో సంబంధిత ఎక్సైజ్ అధికారులు జారీ చేసిన రసీదు కమ్ ఎంట్రీ పాస్‌తో షెడ్యూల్ చేసిన సమయానికి ఒక గంట ముందుగా వేదికకు చేరుకోవాలని డాక్టర్ కృష్ణప్రియ సూచించారు.


మచ్చబొల్లారం డివిజన్‌లో అంతర్గత రోడ్ల మరమతులకు భూమి పూజ చేసిన రాజు జితేంద్రనాథ్..

## ఉత్తమ డివిజన్‌గా తీర్చిదిద్దుతా: జితేంద్ర నాథ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) శనివారం మచ్చ బొల్లారం డివిజన్ లో 63 లక్షల వ్యయంతో స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. విజయ్ విహార్ కాలనీ తో పాటు జిఎంఆర్ కాలనీలో స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులకు రాజ్ జితేంద్రనాథ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ్ విహార ఎంక్లేవ్ లో అంతగత రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని కాలనీ వాసులు విన్నవించారన్నారు. నెలకొన్న సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి ప్రణాళిక బద్ధంగా డ్రైనేజీ వ్యవస్థ బాగు చేసిన తర్వాతనే రోడ్ల మరమతులు చేపడతారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీలవాసులు నరేష్ రెడ్డి, రాజిరెడ్డి, ప్రవీణ్ కుమార్, ఎన్ రాజిరెడ్డి, రవీందర్, రామకృష్ణారెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, దిడ్ల స్వామి, లడ్డు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.


సుదర్శన్ నగర్ కాలనీలో వర్షపు నీటిలో కొట్టుకుపోతున్న జోమోటో డెలివరీ బాయ్ వాహనం

## శేరిలింగంపల్లి భారీ వర్షం

### వరద నీటిలో కొట్టుకుపోయిన డెలివరీ బాయ్ బైక్

శేరిలింగంపల్లి ,అక్టోబర్ 25, (ప్రభాత ఉదయం)శేరిలింగంపల్లి పరిధిలో శనివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి కాలనీలో ప్రధాన రహదారులు జలమయంగా మారాయి. రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు జరదిగ్భంధములో మునిగిపోయాయి. లింగంపల్లి, చందానగర్, మియాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. చందానగర్ నుండి మియాపూర్ వరకు పాత ముంబయి రోడ్డుపై వర్షం నీరు నిండిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. మదినాగూడ ప్రాణమా హాస్పిటల్ నుండి ఫుట్ ఓవర్ బ్రిడ్జి వరకు భారీగా వర్షం నీరు జాతీయ రహదారిపై మోకాళ్ళ లోతు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు వర్ణనాతీతంగా మారింది. రోడ్డుకి ఇరువైపులా భారీగా ట్రాపిక్ జామైయింది. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న సుదర్శన్ నగర్ కాలనీ రోడ్డు పూర్తిగా వరద నీటితో నిండి చెరువును తలపించాయి. రోడ్లపై వర్షం నీరు ప్రవాహగా వెళుతుంటుంటే ప్రవహిస్తుంటే అంచనా వేయకుండా జోమోటో డెలివరీ బాయ్ బైక్ వెళ్లేందుకు ప్రరత్నించాడు. దీంతో అదుపుతప్పి వర్షం నీటిలో కోట్టుకుపోతున్న డెలివరీ బాయ్ స్థానికులు కాపాడారు. చందానగర్ నుంచి మియాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపై వరదనీరు చేరడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి పలుకాలనీ వర్షం నీటి నిండిపోవడంతో కాలనీ వాసు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అకాల వర్షం షేర్ లింగంపల్లిని అతలాకుతలం చేసింది.


గురుకుల పాఠశాల ప్రాంతంలో పెట్రోలింగ్ చేపట్టాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసిన స్థానికులు

## గురుకుల పాఠశాల ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేపట్టాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఘట్కేసర్ మున్సిపాలిటీ) అక్టోబర్ 25 ( ప్రభాత ఉదయం) శనివారం ఘట్కేసర్ గురుకుల్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సమావేశం జరిపారు. గౌరవ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ తో పాటు ఆర్య సమాజ్ వారితో జరిగిన సమావేశంలో పురోగతి గురించి చర్చించి గురుకుల్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మరుగుదొడ్లులేకపోవడంతో గురుకుల్ కార్యచరణ సమితి ఆధ్వర్యంలో నిర్మించుటకు నిర్ణయించినారు. అనంతరం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ బాలస్వామిని కలిసి గురుకుల్ పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసు గస్తీ నీ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. అదేవిధంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ కమిషనర్ ను కలిసి గురుకుల్ పరిసర ప్రాంతాలను పిచ్చి మొక్కలు చెత్తాచెదారం లేకుండా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టాలని కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అధికారులు కూడా గురుకుల్ పరిరక్షణ కార్యాచరణ కమిటీ చేస్తున్న కార్యక్రమాలను వారు అభినందించారు. ఇంత మంచి కార్యక్రమం పూర్వ విద్యార్థులతో పాటు గ్రామస్తులు కలిసి చేయడం చాలా సంతోషకరమైన విషయమని వారు తెలిపారు.



## నేడు గగన్ పహాడ్, కాటేదాన్, షాపూర్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/శంషాబాద్ అక్టోబర్ 25(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని ఆర్ ఇ సి ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన బుద్వేల్ రైల్వే స్టేషన్, పరివార డాబా, ఆరంగర్ బస్ స్టాప్, ఆర్ఇసి, తమిళనాడు హెూటల్, డైమండ్ కాంట, క్లాక్స్ హెూటల్ లేన్ కాటేదాన్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ ప్రాంతం లలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన వివరించారు.

**కాటేదాన్‌లో**

కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్ల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని గంగోత్రి ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు షమా టెంట్ హౌస్, బాబా టెంట్ హౌస్, గణేష్ నగర్, టీఎన్జీవో కాలనీ, అమ్మ గార్డెన్, పైనీర్ స్కూల్, గంగోత్రి లయన్ పరిశ్రామిక ప్రాంతం లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**షాపూర్‌లో**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. నర్కూడ పారిశ్రామికవాడ ఫీడర్ పరిధిలో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఊటుపల్లి, సదరన్ టౌన్ షిప్, శారద శృంగేరి మఠం, నర్కూడ కవ్వ గూడ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## వాసుదేవ రెడ్డి మరణం శ్రీ అరబిందో హైస్కూల్‌కు తీరని లోటు

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం): జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక గ్రైన్ మార్కెట్ రోడ్ లో ఉన్న శ్రీ అరబిందో హైస్కూల్ లో గత 35 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులు కేమిడి వాసుదేవరెడ్డి (62) శనివారం అనారోగ్యంతో మరణించారు. స్థానిక గిర్నిగడ్డ లో వారి నివాసం వద్ద శ్రీ అరబిందో హైస్కూల్ చైర్మన్ ఇనుగాల ప్రభాకర్ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ , పాక్స్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ ముస్త్యల చందర్, సీనియర్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి, జమల్ షరీఫ్, జగదీశ్, రఘు గౌడ్,పూర్వ విద్యార్థులు యాసారపు కర్ణాకర్ ,దూసరి నాగరాజు, రాజు, లు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.


వాసుదేవ రెడ్డి పార్థివ దేహానికి పూల దండ వేస్తున్న ఏఎంసి చైర్మన్


జలమండలి రిటైర్డ్ సిజిఎం జగన్ మోహన్ రెడ్డి ని అభినందిస్తున్న ఎండి అశోక్ రెడ్డి, ఈడి మయాంక్ మిట్టల్

## ఐదు బంగారు పతకాలు సాధించిన రిటైర్డు సీజీఎం జగన్ మోహన్ రెడ్డి

### జగన్మోహన్ రెడ్డి ప్రతిభ స్ఫూర్తిదాయకం: జలమండలి ఎండి అశోక్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం) జలమండలి లో చీఫ్ జనరల్ మేనేజర్ గా రిటైర్డ్ అయిన సోమ జగన్ మోహన్ రెడ్డి 2025 అక్టోబర్ 11 , 12 తేదీలలో గుంటూరులో నిర్వహించిన 7వ నేషనల్ మాస్టర్స్ ఆక్వాటిక్ చాంపియన్‌షిప్‌లో ఐదు బంగారు పతకాలు సాధించారు. జగన్ మోహన్ రెడ్డి 100 మీటర్ల ఫ్రీ స్టైల్, 50 మీటర్ల ఫ్రీ స్టైల్, 200 మీటర్ల ఫ్రీ స్టైల్, 50 మీటర్ల బటర్‌ఫ్లై మరియు ఫ్రీ స్టైల్ రిలే విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు గెలుచుకున్నారు. ఈ విశిష్ట విజయాన్ని పురస్కరించుకొని, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడి మయాంక్ మిట్టల్ స్వయంగా ఆయనను సన్మానించి అభినందించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రతిభ, క్రమశిక్షణ , క్రీడా ప్రగతిపట్ల అంకితభావం జలమండలి సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని ఎండీ తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి డిప్యూటీ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్, చీఫ్ జనరల్ మేనేజర్, సిజిఎం (ఇంజినీరింగ్ ట్రాన్స్‌మిషన్) హెూదాలలో విధులు నిర్వహించి, 2006 జనవరి 31వ తేదీన పదవీ విరమణ పొందారు. జలమండలి బోర్డు స్థాపన నాటి నుండి సేవలందించిన వీరు, 75-79 ఏళ్ల వయో విభాగంలో పోటీలలో పాల్గొని విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన వయసు 77 ఏళ్లు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608